మాయమాటలు నమ్మి మోసపోవద్దు


ఇంటింటి ప్రచారంలో కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్

బండ్లగూడ: మాయమాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు మద్దతుగా కిస్మత్‌పూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాటుపడుతున్న బీఆర్‌ఎస్‌కు ప్రజలంతా కలిసి పట్టం కట్టాలన్నారు. ఏమి చేయలేని కాంగ్రెస్, బీజేపీల మాయమాటలు, అబద్ధపు హామీలు ఇస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి చూపించారన్నారు. బీఆర్‌ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు గోకరి సురేష్‌గౌడ్, కార్పొరేటర్లు చంద్రశేఖర్, అస్లాంబిన్ అబ్దుల్లా, సాగర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బొర్రా రాందాసుముదిరాజ్, సీనియర్ నాయకులు సదానంద్, పాండు, పాపయ్యయాదవ్, సంగారెడ్డి, లక్ష్మీబాయి, సాయిబాబాగౌడ్, మల్లేష్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి


రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ప్రజాప్రతినిధులు

మణికొండ: రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని, డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటాన్ని ఎవరూ అడ్డుకోలేరని కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త నరేందర్ గెలుపునకు కృషి చేయాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం మణికొండ మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ యాలాల లావణ్యనరేష్, మాజీ సర్పంచ్‌లు యాలాల నరేష్, జైహింద్‌రావు, సీనియర్ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు సాయిరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు పూర్ణచందర్‌రెడ్డి, శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, పెద్దషాపూర్ సర్పంచ్ శేఖర్‌ముదిరాజ్, ఉపసర్పంచ్ మల్లమ్మ, సుల్తాన్‌పల్లి ఎంపీటీసీ సభ్యురాలు సంగీత సిద్దేశ్వర, నర్కుడ ఎంపీటీసీ సభ్యురాలు గౌతమి అశోక్, షాపూర్ తాండ ఉపసర్పంచ్ సురేష్‌నాయక్, మాజీ ఎంపీటీసీ అరవింద్‌కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రమోద్‌పటేల్, నాయకులు నర్సింహ, శంకరయ్య, జంగయ్య, గణేష్ కుమార్, విఠల్ ముదిరాజ్, మహేష్‌బాబులతో పాటు పెద్దఎత్తున బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పీసీసీ సభ్యుడు ముంగి జైపాల్‌రెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు కె. అశోక్‌యాదవ్, మణికొండ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు జితేందర్‌లతో పాటు నాయకులు పాల్గొన్నారు.

శంషాబాద్‌లో చేరికలు..

శంషాబాద్ రూరల్: మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. శనివారం మాజీ ఎంపీపీ, పెద్దషాపూర్ ఎంపీటీసీ చెక్కల ఎల్లయ్య, పెద్దషాపూర్ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, నర్కుడ, సుల్తాన్‌పల్లి ఎంపీటీసీ సభ్యులు గౌతమి అశోక్, సంగీత సిద్దేశ్వర్, మాజీ ఎంపీటీసీ అరవింద్‌కుమార్, సొసైటీ డైరెక్టర్లు ప్రమోద్, నర్సింహ, శంకరయ్య, జంగయ్య, గణేష్, ఉపసర్పంచ్‌ల మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్, ఉపసర్పంచ్ మల్లమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు గణేష్, గోపాల్‌నాయక్, మాజీ సర్పంచ్ ఇస్రానాయక్, బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేఖర్, నాయకులు మహేందర్, కోటేశ్వర్, గోవర్ధన్ తదితరులున్నారు.

కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం..

అత్తాపూర్: రాజేంద్రనగర్‌లో ఈసారి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. తమ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. 9 ఏళ్ల పాలనలో అవినీతి నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయడానికి ఓటు ఆయుధంగా మలుచుకోవాలన్నారు. నాయకులు గౌండి ప్రవీణ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రమేష్ బండారి, సోమవారం రవీందర్, కె.సుధాకర్ రెడ్డి, కొండక్కల నాగేందర్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, ఖాలీద్, సుధాకర్‌రెడ్డి, మహేందర్, వనం మధు, సుధాన్‌రెడ్డి తదితరులున్నారు.

టపాసుల దుకాణంలో అగ్నిప్రమాదం

- రూ.25 లక్షల మేర ఆస్తినష్టం .. బాధితుల ఫిర్యాదు
- సీసీ ఫుటేజీలో యువకుడి అనుమానాస్పద కదలికలు


ప్రమాదంలో దగ్ధమైన దుకాణాలు


అగ్నిప్రమాదంలో చెలరేగుతున్న మంటలు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సన్‌సిటీ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన టపాసుల దుకాణానికి నిప్పంటుకోవడంతో కాలి బూడిదైంది. ఈ ఘటనలో టపాసుల దుకాణం పక్కనే ఉన్న టెంట్‌హౌజ్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్, మెడికల్ షాపు దుకాణాలు అగ్ని ఆహుతయ్యాయి. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సన్‌సిటీ ప్రధాన రహదారిపై లంగర్‌హౌజ్ ప్రాంతానికి చెందిన గౌతమ్ అనే యువకుడు టెంట్‌హౌజ్‌ను నిర్వహిస్తున్నాడు. దీపావళి కావడంతో టెంట్‌హౌజ్ ముందున్న ఖాళీ స్థలంలో టపాసుల దుకాణాన్ని ఏర్పాటు చేశాడు. శుక్రవారం రాత్రి దుకాణాన్ని మూసి ఇంటికి వెళ్లాడు. తెల్లవారు జామున దుకాణంలో నుంచి మంటలు రావడంతో టపాసుల దుకాణం కాలి బూడిదైంది.

- దుకాణం పక్కనే ఉన్న టెంట్‌హౌజ్, భవానీ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్, ఎస్.ఎస్. మెడికల్ షాపు గోదామ్‌లోకి మంటలు వ్యాపించాయి. మంటల దాటికి ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లోని సిలిండర్ పేలింది. విషయం తెలుసుకున్న లంగర్‌హౌజ్, గోల్కొండ ప్రాంతానికి చెందిన అగ్నిమాపక సిబ్బందికి ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.
- ఈ ఘటనలో రూ.25 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా దుకాణం వద్ద అర్ధరాత్రి ఓ యువకుడు అనుమానాస్పదంగా తిరుగుతున్న దృశ్యాలు పక్కనే ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి.
- టపాసుల దుకాణం వద్ద లోపలికి వెళ్లిన ఆ యువకుడు బయటికి వచ్చిన నిమిషాల్లోపే మంటలు చేలరేగాయి. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ యువకుడే నిప్పంటించి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

‘డివిజన్ అభివృద్ధిలో ఎమ్మెల్యే విఫలం’

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి


తోకల శ్రీనివాస్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి: మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రకాష్‌గౌడ్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అభివృద్ధిలో పూర్తిగా విఫలమయ్యారని రాజేంద్రనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రచారంలో భాగంగా కార్యకర్తలు భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని పేర్కొన్నారు. నియోజకవర్గం ఎమ్మెల్యేగా తనకు అవకాశమిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు మరోసారి బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి మోసపోవద్దన్నారు. బీజేపీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. బీజేపీ సీనియర్ నాయకులు చెన్నారెడ్డి బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంఎస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘తోకల శ్రీనివాస్‌రెడ్డికే మా మద్దతు’..

అత్తాపూర్: రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ ఓల్డ్ విలేజ్ (196,197 బూత్)లో బీజేపీ పార్టీ యువనేత తోకల శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ.. కుక్కునూరు కిరణ్‌చారి, శక్తి కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తోకలకే తమ మద్దతు అంటూ.. ప్రతి ఓటరు నుంచి అనుకూల సమాధానం రావడంతో ‘జై బీజేపీ.. భారత్ మాతాకీ జై’.. అనే నినాదాలతో కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్నారు. అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సాబాద విజయ్‌కుమార్, చెవేళ్ల పార్లమెంటు కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కొమురయ్య, మూసీ ప్రక్షాళన కమిటీ కన్వీనర్ జయానంద్‌రెడ్డి, సిద్దేశ్వర్, సాయియాదవ్, ఉపేందర్‌రెడ్డి, బాలకృష్ణ తదితరులున్నారు.

శంషాబాద్ నుంచి కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ !

శంషాబాద్: రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌ముదిరాజ్ శంషాబాద్ నుంచి భారీ మెజార్టీ అందించేందుకు సర్వశక్తులు ఒడ్డేందుకు సిద్ధమవ్వాలని పార్టీ నేతలకు పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్, పట్టణ అధ్యక్షుడు పి. సంజయ్‌యాదవ్ సూచించారు. శనివారం పార్టీ కార్యాలయంలో వార్డుల కమిటీ నేతల సమావేశంలో వారు మాట్లాడారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్‌రింగు రోడ్డుల ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందనేది నగ్నసత్యమన్నారు. ప్రభుత్వం అందించనున్న ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. నాయకులు మైలారం సులోచన, మహ్మద్‌గనీ, గణేష్, బొబ్బిలి శేఖర్, శ్రీధర్‌యాదవ్, సీరటి నరసింహ, అక్రమ్‌ఖాన్, పెద్దగండు శ్రీధర్, నర్సింగ్‌రావు, ప్రవీణ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, అర్జున్‌యాదవ్, జయమ్మ తదితరులున్నారు.

జోరుగా కాంగ్రెస్ ప్రచారం

మణికొండ: కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహించారు. మణికొండ, నార్సింగి, ఖానాపూర్ గ్రామాలలో శనివారం పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. స్థానికుడైన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఖానాపూర్ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడు కె.అశోక్‌యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రజలంతా బీజేపీ వైపే !


బైరాగిగూడలో బీజేపీ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నేతలు

బండ్లగూడ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలంతా తెలంగాణలో బీజేపీని గెలిపించేందుకు సిద్ధమయ్యారని బీజేపీ అసెంబ్లీ కో–కన్వీనర్ మహాలింగం గౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు మహేష్ యాదవ్‌లు అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఆధ్వర్యంలో బైరాగిగూడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఓటరును కలుసుకుని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అందుకే బీజేపీకి ఓటువేసి గెలిపించేందుకు సిద్ధమవుతున్నారన్నారు. రాష్ట్రంతో పాటు రాజేంద్రనగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణగౌడ్, మున్సిపల్ కార్పొరేటర్ భూపాల్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శేఖర్‌ముదిరాజ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, భువనేశ్వరి, భాస్కర్‌రెడ్డి, శివగౌడ్, నరసింహ, పవన్‌సాయి, చరణ్, సందీప్‌యాదవ్, హర్షవర్ధన్, సాయినాథ్, కిరణ్ తదితరులున్నారు.

హైదర్‌గూడలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం..

అత్తాపూర్: ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. శనివారం అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి, బీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కాడెం సుధాకర్, రాజశేఖర్, సిద్దేశ్వర్, వాసు, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్‌చారి, ధనంజయ, భరత్, శేఖర్, వేణు తదితరులున్నారు.

బీజేపీ గెలుపునకు కృషి

మణికొండ: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి గెలుపునకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మణికొండ, నార్సింగి, బండ్లగూడ మున్సిపాలిటీల పరిధిలో పార్టీ అధ్యక్షుడు బీరప్ప, సీహెచ్.బిక్షపతియాదవ్, మహేష్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ అభ్యర్థి ఉన్నత చదువులు చదువుకున్న వ్యక్తి కావటం, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రజలు ఉన్నారన్నారు. మణికొండ, నార్సింగి, బండ్లగూడ మున్సిపాలిటీల పరిధిలో భారీ మెజార్టీ సాధిస్తామన్నారు. పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు సదర్ ఉత్సవాలు

మణికొండ: దీపావళి పండగను పురస్కరించుకుని యాదవ సోదరులు నిర్వహించే సదర్ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంతో పాటు కోకాపేట, మంచిరేవుల తదితర గ్రామాల్లో సదర్ ఉత్సవాల కోసం దున్నపోతులను సిద్ధం చేశారు. ఆదివారం రాత్రి దున్నలను అందంగా అలంకరించి వాటి యజమానులను సన్మానిస్తామని, దీనికి ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముగిసిన నామినేషన్లు.. మొదలైన ఓట్ల వేట

అత్తాపూర్: నామినేషన్ల దాఖలు అంకం ముగియడంతో నియోజకవర్గంలో రాజకీయ పార్టీల ఓట్ల వేట మొదలైంది. ఐదు డివిజన్లు, మూడు మున్సిపాలిటీలు, మిగిలిన గ్రామీణ ప్రాంతాల్లో అధికార బీఆర్‌ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, జాతీయ అధికార పార్టీల అభ్యర్థులు తమ ప్రచారాన్ని మొదలు పెట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులు, సహచరులతో ప్రచార రథాల శ్రేణులతో అభ్యర్థులు తెల్లవారుజామునే ప్రచారం మొదలు పెట్టారు.

పార్టీల జెండాలతో రంగులమయం..

ప్రచారానికి కేవలం 17 రోజుల సమయం మాత్రమే ఉండటంతో అన్ని ప్రాంతాలను కనీసం ఒక్కసారైనా సందర్శించి ఓటర్లను ఆకర్షించే పనిలో నిమగ్నమయ్యారు. కాటేదాన్ పారిశ్రామికవాడలో పనిచేసే ఉత్తరాది రాష్ట్రాల కార్మికుల వాడలలో ప్రచార మోతాదును పెంచారు. అధికార పార్టీ ప్రాతినిధ్యం నిలబెట్టుకోవడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కాంగ్రెస్, బీజేపీలు ఈసారి ఎలాగైన విజయం సాధించాలనే పట్టుదలతో ప్రచారం మొదలు పెట్టాయి.

ఏ శుభ కార్యమైనా.. మేమే చేస్తాం !

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రధాన పార్టీ అభ్యర్థులు బస్తీలు, కాలనీలు, అపార్ట్‌మెంట్‌ల వారీగా తమ మద్దతుదారుల జన్మదినం, పెళ్లిరోజు, ఇతర వాటిని సేకరిస్తున్నారు. రోజురోజుకు ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో పాటు స్థానికంగా ‘గెట్ టూ గెదర్’ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమాలను నిర్వహిస్తే వాటికి సంబంధించిన ఖర్చులన్నీ అభ్యర్థి ఖర్చులో నమోదవుతాయి. దీంతో ఖర్చుల నుంచి తప్పించుకునేందుకు ఈ కొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. 20వ తేదీ అనంతరం ఇంట్లో శుభకార్యమున్నా... బర్త్ డే, పెళ్లిరోజు, ఇతర ఏ కార్యక్రమాలున్నా.. వాటిని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. బస్తీలు, కాలనీలు, అపార్ట్‌మెంట్ల వారీగా వారికి అక్కడే విందు భోజనాలు ఇచ్చి వారిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రధానంగా అన్ని పార్టీల అభ్యర్థులు ఈ డేటాను రాబడుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న వారి వివరాలను సేకరించి ఖర్చులు తామే భరిస్తామని విందు, వినోదాలు పెద్దఎత్తున చేసి అందరినీ ఆకట్టుకోవాలని సూచిస్తున్నారు. ఎంత డబ్బు ఖర్చయినా.. ఇచ్చేందుకు పరస్పరం ఒప్పందం చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఇదే ట్రెండ్ కొనసాగుతోంది.

‘అభివృద్ధి తెలియని ఎమ్మెల్యేను సాగనంపుతాం’

శంషాబాద్: గత 15 ఏళ్లుగా నియోజకవర్గ అభివృద్ధి పట్టని ఎమ్మెల్యేను సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందని బీజేపీ శంషాబాద్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని సీఎస్‌కే శనివారం రాత్రి బీజేపీ నేతలు సీఎస్‌కే కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఒక్కసారి కూడా అసెంబ్లీలో నోరుమెదపని నేతను మరోసారి ఎన్నుకుంటే రాజేంద్రనగర్ ప్రజలు మరో ఐదేళ్ల పాటు నరకం చూడాల్సిందేనని అభిప్రాయపడ్డారు. ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలని ఆయన కోరారు. భాస్కర్‌రెడ్డి, దేవేందర్ తదితరులున్నారు.

వ్యక్తి అదృశ్యం

శంషాబాద్ రూరల్: ఇంటి వద్ద ఉన్న వ్యక్తి అదృశ్యమైన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం .. ననాజీపూర్‌లో మరాఠి అజయ్ (25) సోదరి రాధ వద్ద నివాసం ఉంటున్నాడు. కాగా ఇద్దరు కూలీ పనిచేస్తూ.. జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 10న సోదరి కూలీకి వెళ్లిన సమయంలో ఇంట్లోనే ఉన్న అజయ్ సాయంత్రం ఆమె తిరిగొచ్చే సరికి ఇంట్లో లేడు. అన్ని చోట్ల వెతికినా అచూకీ తెలియకపోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రకాష్‌గౌడ్ విజయం తథ్యం..

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ ప్రాంతంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి పలుగుచెరువు మహేశ్ ఆధ్వర్యంలో శివసాయి కాలనీ, బృందావన్ కాలనీ, గ్రీన్‌సిటీ కాలనీ, భగవత్‌గూడ, సాయికృష్ణ కాలనీ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఈసారి బీఆర్‌ఎస్ అభ్యర్థి ప్రకాష్‌గౌడ్ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. డివిజన్ యువజన విభాగం అధ్యక్షుడు పుంజాల సాయిగౌడ్, జాగృతి నియోజకవర్గ కన్వీనర్ రగడంపల్లి శ్రావణ్‌కుమార్, ప్రొఫెసర్ కోరని రవీందర్, అనుముల జాన్‌పాల్, నరేష్‌యాదవ్, రాపోలు సత్తయ్య, సాయి మల్లిక్, రియాజ్, శ్రీవర్ధన్‌రెడ్డి, ప్రీతంరాజ్, సుమలత, సుజాతగౌడ్, మాధవులు, రాజుగౌడ్, రఘుముదిరాజ్, శ్రీనివాస్, బండ్ల నరేందర్, గిరి, వడ్లకొండ మహేష్, సురేష్ కృష్ణ, శ్రీనివాస్, అఖిల్ తదితరులున్నారు.

బీజేపీ నేతల ఎన్నికల ప్రచారం..

రాజేంద్రనగర్: నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి గెలుపును కోరుతూ.. శనివారం బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ.. కమలం గుర్తుకు ఓటువేసి తోకల శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీజేపీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సదానంద్, రాఘవేంద్రచారి, కోరని క్రాంతికుమార్, బాలకృష్ణ, షత్రంగ్, రాకేష్‌గౌడ్, సురేందర్, పవన్ ముదిరాజ్, రాజుకుమార్, నరేష్‌గౌడ్, బాలు, సాయియాదవ్, పవన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నేతలెక్కడ ?

శంషాబాద్: కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నేతల మద్దతు కనిపించకపోవడం ప్రస్తుతం శంషాబాద్‌లో చర్చనీయాంశంగా మారింది. రాజేంద్రనగర్ నియోజకవర్గ అభ్యర్థిగా మణికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ కస్తూరి నరేందర్ బరిలో ఉండటంతో పాటు నామినేషన్ సైతం దాఖలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు ఇప్పటి వరకు ప్రచారంలో కానీ మరే ఇతర కార్యక్రమాల్లో కనిపించకపోవడంపై గుసగుసలు వినిపిస్తున్నాయి. ఓ సీనియర్ నేత టికెట్ గత మూడు పర్యాయాలుగా టికెట్‌ను ఆశిస్తున్నారు. ఆయనతో పాటు రిజర్వేషన్‌లో పక్క నియోజకవర్గం నుంచి టికెట్ కోసం తుది వరకు పోరాడి దక్కని మాజీ కీలక ప్రజాప్రతినిధి కూడా స్థానికంగానే ఉంటున్నా.. ఇప్పటి వరకు కాంగ్రెస్ కార్యక్రమాలకు అంటిముట్టనట్లుగానే ఉన్నారు. ఇటీవల పీసీసీ అధ్యక్షుడు సైతం విజయభేరి కార్యక్రమంలో పాల్గొన్నా కూడా.. వీరేవరు కార్యక్రమంలో కనిపించలేదు. ఈ విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ వీరిని పట్టించుకోవడం లేదా..? వీరే కాంగ్రెస్ పార్టీలో ఉండి కూడా కాంగ్రెస్ విషయాన్ని కాంక్షించం లేదా.. అన్న ప్రశ్న రాజకీయ విశ్లేషకులను ఆలోచింపజేస్తోంది.

బీఆర్‌ఎస్‌లోకి చేరికలు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

మణికొండ: రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వమే వస్తుందని, రాజేంద్రనగర్‌లో భారీమెజార్టీతో తనను గెలిపించాలని సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని పలు గేటెడ్ కమ్యూనిటీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావటంతో పాటు తామంతా బీఆర్‌ఎస్ పార్టీకే అండగా నిలుస్తామన్నారు. గండిపేట గ్రామంలో 300 మంది ముస్లింలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మణికొండ మున్సిపాలిటీకి చెందిన మాజీ వార్డు సభ్యుడు రవీందర్‌తో పాటు ఆయన అనుచరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రభాగానా కొనసాగుతుందన్నారు. పార్టీ సమన్వయకర్త, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేష్‌యాదవ్, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్. నర్సింహ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు శివారెడ్డి, విజిత ప్రశాంత్‌యాదవ్, గోపాల సునీతాగణేష్, కె.రామకృష్ణారెడ్డి, మణికొండ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు పార్టీ నాయకులు పాల్గొన్నారు.